సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 297 పేజీలు: 6 మంగళవారం 11-3-2025 వెల: 5/రూ -

**విలేకరులు కావలెను..**

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606



# ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

**ప్రణయ్ హత్య కేసులో న్యాయం గెలిచింది**

**ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు తుది సంచలన తీర్పు**

**కుల దురహంకారలకు కనువిప్పు**

**న్యాయ వ్యవస్థ పైన సామాన్యుడికి ప్రత్యేక గౌరవం పెరిగింది**

**ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి**

తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసులో నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఏ2 సుభాష్ శర్మకు మరణశిక్ష విధించింది. ప్రణయ్ హత్య కేసులో మిగిలిన నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ.. తీర్పునిచ్చింది. 2018 సెప్టెంబర్ 14న మిర్యాలగూడలో హత్యకు గురయ్యాడు ప్రణయ్.తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్యకేసులో..

2లో



# 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**తొలిరోజు గవర్నర్ ప్రసంగం**

**అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి**

హైదరాబాద్: ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు,

2లో

## ఆధునిక కంప్యూటింగ్ టెక్నాలజీతో

# అభివృద్ధికి బాటలు

**సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఉన్నత స్థాయి భేటీ**

**టాటా ఎండీ, ఎల్ అండ్ టీ చైర్మన్, నిపుణులతో చర్చ**

**వ్యాలీ ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై టాస్క్‌ఫోర్స్**

**అనువైన ప్రాంతం గుర్తించే బాధ్యత దానికే..**

**రాష్ట్ర యువతకు పెద్దఎత్తున ఉద్యోగావకాశాలు**



అమరావతి: హైదరాబాద్‌లోని ఐటీ వ్యాలీ తరహాలో.. ఆంధ్రప్రదేశ్‌లో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 'క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ వ్యాలీ'ని స్థాపించే దిశగా అడుగులు పడుతున్నాయి. రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీని స్థాపించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యూహాత్మకంగా

2లో

## అమరావతి నిర్మాణానికి

# పూర్తి సహకారం

**అంతర్జాతీయ రుణాల కోసం చేయూత**

**ఇవేవీ అప్పుల పరిమితిలోకి రావు**

**ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి**

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని.. అందుకు అనుగుణంగానే రాజధానికి రుణాలు సమకూర్చే వ్యవహారంలో సహాయ సహకారాలు అందిస్తోందని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. అమరావతి నిర్మాణం కోసం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ)ల నుంచి తీసుకునే రుణాలు ఏపీ అప్పుల పరిమితిలోకి



## ఇన్‌సైడ్ ట్రేడింగ్ లాంటి ఈ కుంభకోణంపై

# ఈడీ, సీబీఐ విచారణ జరపాలి

**కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారన్న రాహుల్ వ్యాఖ్యలు రేవంత్‌ను ఉద్దేశించినవే**

**బీసీ రిజర్వేషన్లపై సీఎంకు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీలో ఆమరణ దీక్ష చేయాలి**

**గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారు**

**మీడియాతో ఇష్టాగోష్ఠిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



హైదరాబాద్: నలుగురు రియల్ ఎస్టేట్ బ్రోకర్ల అండతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ రూ. వేల కోట్ల భారీ కుంభకోణానికి తెరలేపుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావ ఆరోపించారు. త్వరలో హైదరాబాద్‌లో ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ (ఎఫ్ఎస్ఐ)పై పరిమితులు విధించడం ద్వారా ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్)కు కృత్రిమ డిమాండ్ పెంచే కుట్ర జరుగుతోందన్నారు. హైదరాబాద్‌లో టీడీఆర్‌లను ఎవరు అడ్డగోలుగా



# ఆడుదాం ఆంధ్రాలో నిధుల గోల్‌మాల్

**అసెంబ్లీలో వాడీవేడిగా చర్చ**

**పేద క్రీడాకారులతో ఆడుకున్న జగన్ ప్రభుత్వం**

**అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి**

అమరావతి: ఆడుదాం ఆంధ్రాలో నిధుల గోల్‌మాల్ జరిగిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో 'ఆడుదాం ఆంధ్ర'పై చర్చ జరిగింది.

2లో

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల

# కోసం నామినేషన్

**నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు**

**సిపిఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు**

**బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్ శ్రవణ్**

హైదరాబాద్: ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు.





# ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై చర్చకు పట్టు

**దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఇదే సమస్య**

**లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్**

న్యూఢిల్లీ: ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందోళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే

# ఆధునిక కంప్యూటింగ్ టెక్నాలజీతో అభివృద్ధికి బాటలు

(మొదటి పేజీ తరువాయి)

అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం వెలగపూడి సచివాలయంలో టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్, ఎల్ అండ్ టీ చైర్మన్, ఎండీ ఎస్ఎన్ సుబ్రమణియన్ తదితరులతో చంద్రబాబు ప్రత్యేక భేటీని నిర్వహించారు. రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికి అనువైన చర్యలు చేపట్టడంపై సమీక్షించారు. రాష్ట్రంలో యువతకు క్వాంటమ్ టెక్నాలజీలో పెద్దఎత్తున ఉపాధి అవకాశాలతో సహా.. రాష్ట్ర ఆర్థిక బలోపేతానికి దోహదపడేలా ఈ వ్యాలీ నిర్మాణం సాగేలా చర్యలు చేపట్టాలని ఈ అత్యున్నత స్థాయి సమావేశం నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేయాలని తీర్మానించింది. క్వాంటమ్ వ్యాలీ నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని గుర్తించే బాధ్యతలను కూడా ఈ టాస్క్‌ఫోర్సుకు అప్పగిస్తారు. టాస్క్‌ఫోర్సు నివేదిక ఆధారంగా కంప్యూటర్ రంగంలో విప్లవాత్మక మార్పులను వేగంగా తెస్తున్న క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ వ్యాలీపై తుది నిర్ణయం తీసుకోవాలని చంద్రబాబు నిర్ణయించారు.

**శరవేగంగా రాజధాని అభివృద్ధికి చర్యలు**

హైదరాబాద్‌లో హైటెక్ సిటీని నిర్మించడం ద్వారా ఐటీ వ్యాలీని ఏర్పాటుకు వీలుకలిగింది. ఇపుడు రాష్ట్ర రాజధాని అమరావతితో సహా.. రాష్ట్ర ఆర్థిక రాజధాని విశాఖపట్నంలోనూ ఐటీ పరిశ్రమను విస్తృత పరచాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. శరవేగంగా రాష్ట్ర రాజధాని నగరం అభివృద్ధి చెందేందుకు దోహదపడే క్వాంటమ్ వ్యాలీని అమరావతిలోనే ఏర్పాటు చేయడంపైనా సీఎం దృష్టి సారించారు. మరోవైపు విశాఖలో ఐటీ రంగం అభివృద్ధికి అవసరమైన చర్యలు.. ఐటీ దిగ్గజ సంస్థల స్థాపనపైనా కసరత్తు చేస్తున్నారు. 1990 దశకంలో ఐటీ రంగం ఆవిర్భావం మొదలైంది. ఈ సమయంలో ఎల్ అండ్ టీ నిర్మించిన హైటెక్ సిటీ స్థాపనతో హైదరాబాద్ ప్రపంచానికి పరిచయమైంది. ఐటీ రంగంలో హైదరాబాద్ స్థావరంగా మారిపోయింది. రాష్ట్ర విభజన తర్వాత రాజధాని అమరావతిలోనూ హైదరాబాద్ తరహాలో ఐటీ వ్యాలీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించారు. 2014-19 మధ్యకాలంలో ఐటీ పరిశ్రమను అమరావతికి రప్పించే ప్రయత్నాలు చేశారు. ఆ ప్రయత్నాలు కొనసాగుతుండగా 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలైంది. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం ఏర్పాటుతో పరిస్థితి తలకిందులైంది.ఐదేళ్ల పాటు అమరావతి అభివృద్ధి అటకెక్కింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో రాజధాని అమరావతి పనులు మొదలయ్యాయి. అమరావతిని అభివృద్ధి చేయాలంటే ఐటీ, జీనోమ్ వ్యాలీల తరహాలో.. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యంతో కూడిన క్వాంటమ్ వ్యాలీ అవసరమని సీఎం చంద్రబాబు భావించారు. ఈ నేపథ్యంలోనే.. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుపై చంద్రబాబు కీలక భేటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ ప్రొఫెసర్ అభయ్ కరాండికర్, క్వాంటమ్ టెక్నాలజీ సెంటర్ డీఎసటీ, హెడ్ డాక్టర్ జేవీపీ రెడ్డి, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ కలిదిండి సత్యనారాయణ, ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, ఐబీఎం రీసెర్చ్ ఇండియా డైరెక్టర్ అమిత్‌సింఘీ, ఐబీఎం ఇండియా క్వాంటమ్ లీడర్ వెంకట సుబ్రమణియన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణయ్ హత్య కేసులో నల్గొండ కోర్టు సంచలన తీర్పు

(మొదటి పేజీ తరువాయి)

నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2 సుభాష్ శర్మకు మరణశిక్ష విధిస్తూ.. నల్గొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు తీర్పునిచ్చింది. మిగిలిన నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ నిర్ణయం తీసుకుంది. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018 సెప్టెంబర్ 14న ప్రణయ్ హత్య జరిగింది.

**మారుతీరావు ఆత్మహత్య**

302 రెడ్ విత్ 34 ప్రకారం.. ఆరుగురికి జీవిత ఖైదు విధించింది. ఏ2కు సుభాష్ శర్మకు మాత్రం మరణశిక్ష విధించింది. 2020 మార్చిలో మొదటి ముద్దాయి మారుతీ రావు హైదరాబాద్‌లో ఆత్మహత్య చేసుకున్నాడు. దాదాపు 6 సంవత్సరాల ఐదు నెలల పాటు విచారణ జరిగింది. జీవిత ఖైదు పడిన వారిలో ఏ3 మహ్మద్ అష్గర్ అలీ, ఏ 4 మహ్మద్ అబ్దుల్ బారీ, ఏ 5 మహ్మద్ అబ్దుల్ కీరం, ఏ6 శ్రావణ్ (మారుతీ రావు తమ్ముడు), ఏ7 సముద్రాల శివ (మారుతీ రావు డ్రైవర్), ఏ 8నజీమ్ (నిందితుల్ని ఆటోలో తీసుకెళ్లిన వ్యక్తి) ఉన్నారు.

**శిక్ష తగ్గించాలని వేడుకున్న నేరస్తులు**

శిక్ష తగ్గించాలని నేరస్తులు న్యాయమూర్తిని వేడుకున్నారు. హార్ట్ పెషేంట్, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, చిన్న పిల్లలు ఉన్నారని చెప్పారు. కానీ వారి అభ్యర్థనను కోర్టు పరిగణలోకి తీసుకోలేదు. తన కుమార్తె అమృత.. కులాంతర వివాహం చేసుకుందన్న కోపంతోనే ఆమె తండ్రి మారుతీ రావు సుపారీ గ్యాంగ్‌తో 2018లో ప్రణయ్‌ను హత్య చేయించారని.. పోలీసులు నిర్ధారించారు. దర్యాప్తులో ఇందుకు సంబంధించిన ఆధారాలను సేకరించి.. కోర్టు ముందు ఉంచారు.

**ఇది చరిత్రాత్మక తీర్పు**

న్యాయ వ్యవస్థలో ఇది చరిత్రాత్మక తీర్పుగా నిలిచిపోతుందని.. కీలకమైన తీర్పుగా పేర్కొనవచ్చని ప్రణయ్ కేసు స్పెషల్ పీపీ వ్యాఖ్యానించారు. అన్ని సెక్షన్లను విజయవంతంగా నిరూపించినట్టు చెప్పారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ శ్రీనివాసరావు ఛార్జిషీట్ పక్కాగా ఫైల్ చేశారని వివరించారు. అన్ని సాక్ష్యాధారాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారని, సాక్ష్యులను ప్రవేశపెట్టడం, నిందితుల్ని గుర్తించడం, ఏ2 రిలీజ్ కాకుండా చూడటంలో పోలీసులు కృషి ఉందన్నారు.

**రంగనాథ్ నిజాయితీ**



అప్పటి జిల్లా ఎస్పీ రంగనాథ్ ఛార్జిషీట్ ఫైల్ చేయడంలో నిజాయితీగా వ్యవహరించారని.. వివరించారు. 78మంది సాక్ష్యులను ప్రవేశపెట్టి విచారించినట్టు చెప్పారని, నిందితుల మొబైల్స్ అనలైజ్ చేసి ఒకరికొకరు ఎలా సంప్రదించుకున్నారో, వాటిని రిట్రైవ్ చేసి కోర్టుకు సమర్పించారని చెప్పారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ శ్రీనివాసరావు సమర్ధవంతంగా వ్యవహరించారని, అమృత వర్షిణి, ప్రణయ్ తల్లి ప్రేమలత నిందితుడిని గుర్తించారని పీపీ చెప్పారు. నిందితులు బస చేసిన హెూటళ్లలో సీసీ టీవీ ఫుటేజీలను కూడా గుర్తించారని వివరించారు.

**న్యాయం కోసం ఎదురు చూశాంప్రణయ్ తండ్రి బాలస్వామి**

ఆరున్నరేళ్ల పాటు న్యాయం కోసం ఎదురు చూసినట్టు ప్రణయ్ తండ్రి బాలస్వామి చెప్పారు. న్యాయస్థానం సరైన తీర్పునిచ్చిందన్నారు. దేశంలో న్యాయం ఉందని మరోసారి రుజువైందన్నారు. సుపారీలు తీసుకుని హత్యలు చేసేవారికి కనువిప్పు కావాలని వ్యాఖ్యానించారు. కుల హత్యలు ఆగిపోవాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. కేసు దర్యాప్తులో కీలక పాత్ర పోషించిన శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఇన్‌సైడ్ ట్రేడింగ్ లాంటి ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ విచారణ జరపాలి

(మొదటి పేజీ తరువాయి)

కొన్నారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఆవరణలోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో కేటీఆర్ సోమవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'త్వరలో ఎఫ్ఎస్ఐపై పరిమితులను బూచిగా చూపి టీడీఆర్‌లను తిరిగి బిల్డర్లకు అడ్డగోలు ధరలకు అమ్మేందుకు రేవంత్ ముఠా సిద్ధంగా ఉంది. ఎఫ్ఎస్ఐపై ఉమ్మడి ఏపీలో వై.ఎస్. ప్రభుత్వం అవలంబించిన విధానాన్నే బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా కొనసాగించింది. గతంలో టీడీఆర్ పద్ధతిలో రూ. వేల కోట్ల విలువచేసే 400 ఎకరాలను జీహెచ్ఎంసీ ప్రజావసరాల కోసం సేకరించింది. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లకుండా పౌరులకు ఉపయోగపడే ఈ విధానాన్ని రేవంత్ అక్రమ సంపాదనకు మార్గంగా ఎంచుకున్నాడు. ఇన్‌సైడ్ ట్రేడింగ్ లాంటి ఈ కుంభకోణంపై ఈడీ, సీబీఐ విచారణ జరిపించాలి'అని కేటీఆర్ డిమాండ్ చేశారు. 'దేశ చరిత్రలో అవినీతి మార్గంలో డబ్బు సంపాదనకు అత్యధిక మార్గాలు తెలిసింది రేవంత్‌కే. ఆయన పాలనలో ప్రైవేటు దోపిడీ పెరిగి ప్రభుత్వ ఆదాయం తగ్గింది. కేంద్రంతో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకోవడానికే రేవంత్ తరచూ ఢిల్లీ వెళ్తున్నాడు. రేవంత్, కిషన్‌రెడ్డి దొంగాట ఆడుతూ జనం దృష్టిని మళ్లించే ప్రయత్నంలో ఉన్నారు. రేవంత్‌ను ఉద్దేశించే కాంగ్రెస్‌లో బీజేపీ కోవర్టులు ఉన్నారని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు'అని కేటీఆర్ పేర్కొన్నారు. స్థానికసంస్థల ఎన్నికలు, 10 అసెంబ్లీ స్థానాల్లో ఉపఎన్నికలు వస్తాయనే ఉద్దేశంతోనే శాసనమండలి పట్టభద్రుల స్థానం ఎన్నికకు దూరంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. ఎమ్మెల్యేల బేరసారాలకు అవకాశం ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే రెండో అభ్యర్థిని మండలి ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలపలేదని కేటీఆర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగంతోపాటు బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారని కేటీఆర్ తెలిపారు. అయితే ప్రభుత్వంలో ఉన్న వారు మాట్లాడే పిచ్చిమాటలు, పనికిరాని మాటలు, బూతులు వినాల్సిన అవసరం కేసీఆర్‌కు లేదని ఒక కొడుకుగా, పార్టీ కార్యకర్తగా తన అభిప్రాయమన్నారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్ నేతలు, రేవంత్ ఆవగింజంత కూడా సరిపోరని వ్యాఖ్యానించారు. ఈ నెల 16 నుంచి 27లోగా మళ్లీ తనకు ఫార్ములా%-%ఈ కేసు పేరిట విచారణ నోటీసులు రావచ్చని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. 'ఫార్ములా%-%ఈ'ని ప్రశ్నిస్తున్న వారు రూ. 200 కోట్లతో రేవంత్ ప్రభుత్వం నిర్వహించే మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు ఏం ఒరుగుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. బయటి దేశాల్లో జరుగుతున్న మరణాలను రేవంత్ తనకు అంటగట్టడం విడ్డూరమని.. తాను కేసీఆర్ అంత మంచివాడిని కానని వ్యాఖ్యానించారు. బీసీలకు రిజర్వేషన్లపై రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ఆమరణ దీక్ష చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్

మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. దాసోజు గతంలో గవర్నర్ కోటాలో నియిమితులయినా గవర్నర్ ఆలస్యంతో ఆగిపోయింది.ఐదుసీట్లకు ఐదుగురే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికలు నిర్వహించే అవకాశం రాకపోవచ్చు.

## ఓటర్ల జాబితాల్లో  అవతకవకలపై చర్చకు పట్టు

కాక, ప్రశ్నలు తలెత్తుతున్నాయని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ' ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం. కానీ దీనిపై చర్చ జరగాలని మేం డిమాండ్ చేస్తున్నాం. ' అని రాహుల్ అన్నారు. మహారాష్ట్రతో సహా ప్రతిరాష్ట్రంలో ఓటరు జాబితాలపై విపక్షాల నుంచి ఆందోళనలు వస్తున్నాయన్నారు. అంతకు ముందు తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగతారాయ్ ఓటర్ల జాబితాల్లో కొన్ని అవకతవలకు ఉంటున్నాయని, ఒకే ఎలెక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డు సంఖ్యలతో ముర్షిదాబాద్, బర్ధాన్ పార్లమెంట్ నియోజకవర్గాల్లోనూ , హర్యానాలోనూ ఓటరు కార్డులు ఉండటాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బయటపెట్టారని పేర్కొన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి వర్గం దీనిపై కొత్త చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ను కలుసుకుని ఓటరు జాబితాల్లోని తప్పులను చూపించినట్టు చెప్పారు. ఓటర్ల జాబితాలు ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉందన్నారు.

## అమరావతి నిర్మాణానికి పూర్తి సహకారం

రావని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ రుణాలను ఆంధ్రప్రదేశ్ అప్పుల పరిమితిలోకి లెక్కించకూడదని నిర్ణయించినట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు లోక్‌సభలో వైకాపా సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా ప్రకటించిన అమరావతి నిర్మాణానికి విదేశీ సంస్థల నుంచి తీసుకునే రుణాలు ఆ రాష్ట్ర అప్పుల పరిధిలోకి రావని అన్నారు. రాజధాని ప్రాంతంలో అత్యవసర మౌలిక వసతుల కోసం ఇప్పటివరకు ప్రత్యేక సాయం, గ్రాంట్స్ కింద ఏపీకి రూ.2,500 కోట్లు ఇచ్చాం. అమరావతి సమీకృత పట్టణాభివృద్ధి కార్యక్రమం, అమరావతి సమ్మిళిత, సుస్థిర రాజధాని నగర అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకుల నుంచి రూ.6,700 కోట్ల చొప్పున రుణ ఆమోదం కోసం సాయం చేశాం. ప్రపంచ బ్యాంకు రుణం ఈ ఏడాది జనవరి 22 నుంచి, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణం ఈ ఏడాది ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ రుణాలకు సంబంధించిన పంపిణీ ఇంకా జరగలేదు.ప్రస్తుత ప్రాజెక్టు మొత్తం వ్యయంలో 10 శాతానికి మించకుండా గరిష్ఠంగా రూ.1,500 కోట్లు, ప్రత్యేక సాయంగా (గ్రాంట్) ఆంధప్రదేశ్‌కు 'కౌంటర్ పార్ట్ ఫండింగ్' సమకూర్చాలని కూడా నిర్ణయించాం. ఈ ప్రాజెక్టుకు అందిస్తున్న రుణాన్ని రాష్ట్ర రుణ పరిమితి (ఎఫ్ఆర్‌బీఎం)లో లెక్కించకూడదని నిర్ణయించాం. రుణం మంజూరు చేసేటప్పుడు రూపొందించిన మార్గదర్శకాలు, షరతులను అనుసరించి నిధుల వినియోగంపై పర్యవేక్షణ ఉంటుందని కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా వివరించారు.

## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు

శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాలో నిధుల గోల్‌మాల్

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమాధానం ఇచ్చారు. క్రీడాశాఖ మంత్రిగా చెబుతున్నా పేద క్రీడాకారుల భవిష్యత్తుతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుందని విమర్శించారు. ఈ విషయంపై మాట్లాడాలంటే తనకే సిగ్గుగా ఉందని అన్నారు. 'ఆడుదాం ఆంధ్ర'లో భారీ స్థాయిలో అవినీతి జరిగిందని ఆరోపించారు. 45రోజుల్లోనే విజిలెన్స్ కమిటీకి, హౌస్ కమిటీకి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఎవరైతే దోషులు ఉంటారో వారి పేర్లు బయట పెడుతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు. గత జగన్ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూ. 119.19కోట్లు కేటాయించిందని.. దానిలో ఖర్చు చేసింది రూ. 119.11 కోట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని 47 రోజుల్లో పూర్తిచేశారని చెప్పారు. ఈ మొత్తం నిధులను ఆర్ అండ్ బీ, స్పోర్ట్ శాఖ, జిల్లా కలెక్టర్‌ల ద్వారా ఖర్చు చేశారని గుర్తుచేశారు. స్పోర్ట్స్ కిట్‌ల కోసం రూ.38.55 కోట్లు, టీషర్ట్‌లు, క్యాప్‌ల కోసం రూ. 34.2 కోట్లు, జిల్లా కలెక్టర్‌లు, స్పోర్ట్స్ అకౌంట్స్‌కు రూ.40.93 కోట్లు డిపాజిట్ చేశారని .. దానిలో రూ.21 కోట్లు ఆఫ్ సైటింగ్ చార్జీల కోసం ఖర్చు చేశారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. ప్రైజ్ మనీ కోసం రూ.12.21 కోట్లు 41 రోజుల్లోనే ఖర్చు చేశారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. అనంతరం అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కల్పించుకుని మాట్లాడారు. 'ఆడుదాం ఆంధ్ర'పై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అయ్యన్న పాత్రుడు అన్నారు.అసెంబ్లీలో ఈ రోజు(సోమవారం) ప్రశ్నోత్తరాల సమయంలో 'ఆడుదాం ఆంధ్ర'పై చర్చ జరిగింది. మాజీ మంత్రి అఖిల ప్రియ మాట్లాడుతూ... గత జగన్ ప్రభుత్వం ఆంధ్రతోనే ఆడుకుందని... కూటమి ప్రభుత్వం రాష్టాన్ని కాపాడుతుందని చెప్పారు. ఫుట్‌బాల్‌కు, వాలీబాల్‌కు కూడా తేడా తెలియని అప్పటి మంత్రి ఆర్కే రోజా రూ.120 కోట్లతో గేమ్స్ నిర్వహించారని విమర్శించారు. క్రీడాకారులను ఫోకస్ చేయడం ఎక్కడా జరగలేదని చెప్పారు. మిగతా స్కాంలకు ఈ స్కాంకు చాలా తేడా ఉందన్నారు. మిగతా స్కాంల మాదిరి కాకుండా కళ్ల ముందు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఇందులో అవినీతి జరిగిందని ఆరోపించారు. 'ఆడుదాం ఆంధ్ర' నిధులను మిస్ యూజ్ చేశారని మండిపడ్డారు. వలంటీర్ల ద్వారా ఫేక్ ఆధార్ కార్డులు తీసుకోని రిజిస్టర్ చేశారని అఖిల ప్రియ అన్నారు. పబ్లిసిటీకి రూ.35 కోట్లు స్టిక్కర్‌లకు, సోషల్ మీడియాకు, హోర్డింగ్‌లకు ఖర్చు చేశారని మాజీ మంత్రి అఖిల ప్రియ చెప్పారు. గెలిచిన క్రీడాకారులకు రూ. 12 కోట్లు అకౌంట్లలో వైసీపీ ప్రభుత్వం వేయలేదని గుర్తుచేశారు. విశాఖపట్నంలో క్లోజింగ్ సెర్మనీ పెట్టి ముందు రూ. 2 కోట్లు అని ఆ తర్వాత.. మరో రూ.3 కోట్లు శాంక్షన్ చేసి ప్రైవేటు సెక్యూరిటీని పెట్టారని అన్నారు. విలేజ్ సచివాలయాల్లో 15000 సచివాలయాలు పార్టిసిపేట్ చేస్తే 35 లక్షల మంది చూడటానికి వచ్చారని చెప్పారు. విశాఖపట్నంలో 35 వేల మంది ఆడియన్స్‌తో కార్యక్రమం చేస్తే అప్పటి సీఎం జగన్ రాలేదని చెప్పారు. విశాఖపట్నంలో పాల్గొన్న వారు ఎంత మందిని ప్రశ్నించారు. ఆ వివరాలపై సంబంధిత అధికారులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అడిగితే.. ఆ వివరాలు డిలీట్ చేశారని అధికారులు చెప్పారని అన్నారు. రూ.400 కోట్ల రూపాయలు దీనిలో స్కాం జరిగిందని తెలిపారు. దీనికోసం జిల్లాల నిధులను కూడా ఈ కార్యక్రమానికి వాడారని తెలుస్తోందని అఖిల ప్రియ అన్నారు. పలాస తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ..'ఆడుదాం ఆంధ్ర' అనే కార్యక్రమం పెట్టి క్రీడాకారులను అపహాస్యం చేశారని అన్నారు. ఎన్నికల ముందు యువతను ప్రలోభ పెట్టేందుకు ఈ కార్యక్రమం తెచ్చారని ఆరోపించారు. తప్పుడు రిజిస్ట్రేషన్లతో విజేతలను ప్రకటించి కనీసం లెక్కలు కూడా చూపించలేకపోయారని మండిపడ్డారు. నాణ్యత లేని కిట్లు, క్రీడా పరికరాలు, రవాణా చార్జీలు, భోజన వసతి పేరుతో కోట్లకు పైగా కమీషన్లు దోచుకున్నారని ఆరోపించారు.

3
సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
మంగళవారం 11-3-2025

## మత్తు డాక్టర్ పోస్టును మంజూరు చేయించడం ద్వారా రెగ్యులర్ ఆపరేషన్స్ కి తోడ్పడండి :: సిపిఎం జిల్లా నాయకులు పి. వి. శేషయ్య



అస్త్రం న్యూస్, కనిగిరి :కనిగిరి ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ లో పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు రెగ్యులర్ మత్తు డాక్టర్ నియమించడం ద్వారా కృషి చేయవలసినదిగా సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ముగ్గురు గైనకాలజిస్ట్ లు ప్రస్తుతం ఉన్న, ఆపరేషన్స్కు అవకాశం లేకుండా పోయింది. శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి ఆసుపత్రి అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రశంసనీయమైనదన్నారు. అదే సమయంలో ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి, మత్తు డాక్టర్ పోస్టును మంజూరు చేయించడం ద్వారా కనిగిరి ఏరియా ప్రభుత్వ హాస్పిటల్ లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గం లోని ఆరు మండలాల ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా అందుబాటులో ఈ హాస్పిటల్ ఉండేలా ఆ వైపుగా దృష్టి సారించవలసి ఉందన్నారు.

## సావిత్రిబాయి పూలేకి నివాళులర్పించిన పాఠశాల సిబ్బంది



(హనుమంతునిపాడు అస్త్రం న్యూస్): ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్య మూర్తి సమాజంలో రుగ్మతలు రూపుమాపడానికి విశేష కృషిచేసిన సామాజిక ఉద్యమకారిణి భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే వర్ధంతినీ మండలంలోని మహమ్మదా పురం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు మరియు సిబ్బంది సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కట్టా నాగమణి , విజయ భాస్కర్ రెడ్డి , శశి భూషణ్ , శ్రీమతి హిమబిందు , రావులపల్లి శ్రీను , శ్రీమతి శ్రీదేవి , శ్రీమతి విజయలక్ష్మి , నారాయణ రెడ్డి , శ్రీ మోషే , దద్దాల శ్రీనివాసులు , వెంకటేశ్వర్లు , శ్రీమతి సుజాత గారు, కిషోర్ , సందాని,మరియు శ్రీ కృష్ణా రెడ్డిలు పాల్గొన్నారు

## దేవరాపల్లిలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం



**దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి :** భారతదేశంలో మహిళా విద్యకు అంకురార్పణ చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలేనని గ్రామ సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, అంబేద్కర్ ఆశయ సాధన సమితి మండల అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అన్నారు. మండల కేంద్రం దేవరాపల్లిలోని అంబేద్కర్ కాలనీలో సోమవారం సావిత్రిబాయి పూలే 128వ వర్ధంతి కార్యక్రమం జరిగింది . మండల అంబేద్కర్ ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేడు మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించిన సావిత్రిబాయి, తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి భారతదేశంలో మహిళల విద్య కోసం అనూహ్యమైన కృషి చేశారన్నారు. భారతదేశంలో మహిళల కోసం మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి, దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచారన్నారు .ఆమె పాఠశాలకు వెళ్తున్నప్పుడు సమాజం నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొని, బురదతో దాడులకు గురి అయినా, ధైర్యంగా ముందుకు సాగారన్నారు .ఆమె అనేక రచనలతో తన సామాజిక ఉద్యమాన్ని బలోపేతం చేసిందన్నారు , ఆమె వారసత్వం నేటి తరాలకు స్ఫూర్తి దాయకమన్నారు . ఈ కార్యక్రమంలో మండల సంఘం ప్రతినిధులు పతివాడ నాగభూషణం, సబ్బవరపు మాలి బాబు, కంచిమాల అప్పారావు, తాడి ఎర్ని బాబు, ఉల్లి మహేష్, ఉల్లి పరశురాం, కంకదాల సన్నిబాబు, కాటపల్లి సన్నిబాబు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో సిజేరియన్ సేవలు

### ఎట్టకేలకు 10 ఏళ్ల తర్వాత కనిగిరిలో సిజేరియన్ ప్రసవం

### అధునాతనంగా నిర్మించిన ఆపరేషన్ థియేటర్‌లో తిరిగి మొదలైన ప్రసవ సేవలు

### ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కృషికి ఫలితం

### వైద్యులను అభినందించిన శాసనసభ్యులు డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి



**కనిగిరి : అస్త్రం న్యూస్ :** కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో పది సంవత్సరాల విరామం తర్వాత సిజేరియన్ ప్రసవ సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి.తాజాగా ఆధునీకరించిన ఆపరేషన్ థియేటర్‌లో సిజేరియన్ ప్రసవం విజయవంతంగా నిర్వహించడం గర్వకారణంగా మారింది.ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రి సౌకర్యాలను మెరుగుపర్చేందుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిరంతరం కృషి చేశారు.సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ తమీమ్ అన్సారీయ సలహాతో ఈ %జఎజ% లో కంగారు మదర్ కేర్ విధానాన్ని తీసుకొచ్చారు. ఉగ్రనరసింహారెడ్డి పట్టుదలతో ఆసుపత్రికి నూతన పరికరాలు, సౌకర్యాలు దాతల సహకారం వల్లే ఈ సేవలు పునరుద్ధరించగలిగారు.ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకావడంతో ఇకపై సిజేరియన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి.గత 10 ఏళ్లుగా సిజేరియన్ ప్రసవం కోసం ప్రైవేట్ హాస్పిటల్ ఎంతో ఖర్చుతో వైద్య సేవలు పొందాల్సిన పరిస్థితి ఉండేది. ఇంకొందరు సిజేరియన్ ప్రసవం కోసం దూర ప్రాంతాలకు ప్రయాణం చేయాల్సిన అవసరం ఉడేది.అయితే ఇక్కడ అన్ని ఏర్పాట్లు చేసి హాస్పిటల్ అధీనీకరణ చేసి సిజేరియన్ ఉచితంగా చేయడంతో వారికి వైద్య ఖర్చులు, ప్రయాణ ఖర్చులు మిగిలాయి.ఇప్పుడు ప్రభుత్వాస్పత్రిలో సిజేరియన్ సేవలు అందుబాటులోకి తీసుకు రావడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఎమ్మెల్యే కి మరియు వైద్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.హాస్పిటల్ లో సిజేరియన్ ప్రసవం విజయవంతంగా

పూర్తి చేసిన వైద్యులను ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అభినందించారు.కనిగిరి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు.

## ఘనంగా వైయస్ఆర్‌సీపీ యువ నాయకుడు మూలే గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**అస్త్రం న్యూస్, కనిగిరి:** కనిగిరి మండలం వాగుపల్లి గ్రామానికి చెందిన లివైసీపీ యువ నాయకుడు మూలే గోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండలం అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భారీ కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ లో మూలే గోపాల్ రెడ్డి నిబద్ధత కలిగిన నాయకునిగా పనిచేస్తున్నారన్నారు. మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని, అలాగే పార్టీ శ్రేయస్సు కు పాటు పడాలని కోరుతున్నట్టు ఇంచార్జి దద్దాల అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,మండల అధ్యక్షులు గోపవరపు బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ ఓకే రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, పామూరు మండలం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, మహిళా నాయకులు కౌన్సిల్లర్ తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి,రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ సూరసాని మోహన్ రెడ్డి,గట్లా విజయభాస్కర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యాలరావు, జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు డాక్టర్ రసూల్, జిల్లా %ఖజ%




అధ్యక్షులు మితికాల గురవయ్య, నియోజకవర్గం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,సిరుప గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణా రెడ్డి,పోలక సిద్ధారెడ్డి, షేక్ గయాజ్, కస్తాల బాలాజీ, దాదిరెడ్డి మాలకొండారెడ్డి,సంగటి మహేంద్ర రెడ్డి, సానికొమ్ము మధుసూదన్ రెడ్డి,తూము కృష్ణారెడ్డి,బత్తుల దేవరాజు,కౌన్సిల్లర్లు దాసరి మురళి,పులి శ్రీనివాసుల రెడ్డి,యర్రబల్లి దేవరాజు,సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,సర్పంచ్ తాతపూడి బాబు, సర్పంచ్ బాబు,ఆవుల భాస్కర్ రెడ్డి,శీలం సుదర్శన్,మూలే గోపాల్ రెడ్డి,మేకల బాలు,పిసిపల్లి మండలం సోషల్ మీడియా కన్వీనర్ అత్యాల ఇసాక్,శ్యామల సాంబిరెడ్డి,గంజి రవీంద్రారెడ్డి, మడతల వెంకటేశ్వర రెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి,ఏరువా వెంకటరెడ్డి,ఇండ్ల శ్రీకాంత్,మల్లెల వెలుగొండయ్య,బొబ్బా రామరావు,పరుచూరి రమేష్, బొబ్బా శివరాం, వెంకటేశ్వరరెడ్డి,నారాయణ రెడ్డి, కొండారెడ్డి,వెంగళరావు గుప్తా,వెంకటేశ్వర రెడ్డి,బలసాని యోహోశివ, భాస్కర్,ఈర్ల శ్రీను,మితికాల వెంకట్,కంటూ కేశవ, మహిళా నాయకులు భారతి, సుస్మిత,షకీలా తదితరులు పాల్గొని మూలే గోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
ప్రజల అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
మంగళవారం 11-3-2025




# కనిగిరి అభివృద్ధే శాసనసభ్యులు ద డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి లక్ష్యం

### కనిగిరి సమస్యలపై 3వసారి అసెంబ్లీలో గళం

### ప్రభుత్వ హాస్టల్స్, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి నిధులు కేటాయించాలని విన్నపం

**కనిగిరి : అస్త్రం న్యూస్ :** కనిగిరి అభివృద్ధే ధ్యేయంగా, ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అసెంబ్లీలో పేర్కొన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో వరుసగా మూడోసారి అసెంబ్లీలో కనిగిరి నియోజకవర్గ సమస్యలను ప్రస్తావించి, కనిగిరి అభివృద్ధే లక్ష్యమని స్పష్టం చేశారు.అసెంబ్లీ సమావేశాల ఎనిమిదో రోజు కనిగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ హాస్టల్స్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలని ఆయన కోరారు. మహాత్మా జ్యోతిబా పూలే %దీజ% వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఇటీవల మంత్రి సవిత సందర్శించారు. అక్కడి పరిస్థితులను గమనించిన మంత్రి, విద్యార్థులకు సరైన రక్షణ, వసతి సౌకర్యాలు లేవని తెలిపారు.ఈ స్కూల్ 2022 నుండి కనిగిరిలో అద్దె భవనంలో నడుస్తోంది. ప్రస్తుతం 203 మంది విద్యార్థులు ఉన్న ఈ స్కూల్‌కు నూతన భవనం నిర్మించి, అక్కడకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ స్కూల్ కు శాశ్వత నూతన భవనం నిర్మాణానికి వీలైనంత త్వరగా నిధులు కేటాయించాలని ఆసెంబ్లీ వేదికగా మంత్రిని కోరారు. విద్యార్థులకు మెరుగైన అవకాశాలను అందించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా అగ్రికల్చర్, ఐటీ, ఇండస్ట్రియల్ సెక్టార్లలో శిక్షణ అవకాశాలు కల్పించాలని తద్వారా వారికీ ఉపాధి అవకాశాలను %దీజ% వెల్ఫేర్ ద్వారా అందించాలని ఎమ్మెల్యే కోరారు.బీసీ హాస్టల్స్ అభివృద్ధికి నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణం 70% పూర్తయింది, ఇంకా 30% పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నిర్మాణం ప్రారంభమై ఐదేళ్లు కావస్తున్నప్పటికీ, పూర్తి కాకపోవడం వల్ల భవనం శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉందని, మిగిలిన పనులు త్వరగా పూర్తయ్యేలా నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.కనిగిరిలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్ యాదవ్ సలహాతో దాతల సహకారంతో %ఖవీజ% విధానం తీసుకొచ్చినట్లు అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాక, కనిగిరి ప్రభుత్వాసుపత్రిని దాతల సహకారంతో ఆధునీకరించామని, 10 ఏళ్ల తరువాత %జఎజ% హాస్పిటల్‌లో సిజేరియన్ ప్రసవం విజయవంతంగా జరిగినట్లు తెలిపారు. ఈ %జఎజ% హాస్పిటల్ అభివృద్ధికి మరింత నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు.

# మృతురాలు కుటుంబానికి వాసవి క్లబ్ ఆర్థిక సాయం



**మాడుగుల అస్త్రం ప్రతినిధి :** మాడుగుల మండలం లోని గాదిరాయి గ్రామానికి చెందిన రావాలా వెంకటరమణ కుమార్తె లక్ష్మి ( 44) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందింది. అయితే ఈ ఏడాది అంతర్జాతీయ వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణారావు క్లబ్ సభ్యులు మరణిస్తే వారి కుటుంబానికి తక్షణ సాయం అందించేందుకు మహా ప్రస్థానం పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం కింద సభ్యులు ఎవరైనా మరణిస్తే వారికి 25 వేల రూపాయలు దహన క్రియలు ఖర్చులు కింద అందజేస్తారు. ఆ పథకంలో భాగంగా కింతలి గాదిరాయి వాసవి క్లబ్ సభ్యురాలు లక్ష్మి మృతి చెందడంతో స్పందించిన ఇంటర్నేషనల్ క్లబ్ వారు అనకాపల్లి జిల్లా గవర్నర్ కె పూర్ణిమ ద్వారా సోమవారం సాయంత్రం మృతురాలు కుటుంబ సభ్యులకు మృతదేహం వద్ద అందజేశారు. సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ వాసవి క్లబ్ చేపడుతున్న నూతన కార్యక్రమంలో ఇది ఒకటనీ, పెద వర్గాలకు నిలుస్తుందని చెప్పారు. ఇప్పటికే జిల్లాలో చీడికాడ కసింకోట మండలాల్లో ఈ పథకం కింద ఆర్థిక సాయం చేయగా తాజాగా గాదిరాయి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, రీజనల్ చైర్మన్ పుట్టా నానాజీ, జోన్ చైర్మన్ పుట్టా మాధవి,క్లబ్ జిల్లా అదికారులు అనపగడ్డి హరనాద్ బాబా, శ్రీనాదు కన్నయ్య శెట్టి, పుట్ట మోహన్రావు, గ్రామ సర్పంచ్ పెంటకోట జగన్నాధరావు,శ్రీనాథ్ రమేష్, రావాలా సతీష్, శ్రీనాథ్ అప్పారావు,బత్తుల కొండలరావు పాల్గొని నివాళులర్పించారు.




# రహస్యమా లేక భయమా

## బోర్డులు లేకుండా ప్రభుత్వ కార్యాలయాలు నిర్వహణ

### నిర్లక్ష్యం వీడని డివిజన్ స్థాయి అధికార యంత్రాంగం



నివాస గృహం పైన బోర్డు లేకుండా
సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం



గార్లపేట రోడ్ లోని డివిజన్ పంచాయతీ రాజ్ శాఖ కార్యాలయం

అస్త్రం న్యూస్, కనిగిరి:కనిగిరిలో ఏది ప్రభుత్వ కార్యాలయం ఏది నివాస గృహం అన్నది తెలియని చందంగా ప్రభుత్వ కార్యాలయాలు నేటికీ దర్శనమిస్తున్నాయి. బాధ్యతగా వ్యవహరించాల్సిన ఆ స్థాయి అధికారులు నిర్లక్ష్య పనితీరుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇక్కడ ఉన్నది ప్రభుత్వ కార్యాలయమా లేక నివాస గృహమా అన్న తేడా లేకుండా ఆ కార్యాలయాలు ఉన్నాయి. కనిగిరి నియోజకవర్గ కేంద్రం మరియు రెవిన్యూ డివిజన్ కేంద్రం అయినప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వీడకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పాలకులు మారిన పరిపాలన మారటంలేదని పాత విధానమే అధికారులలో కొనసాగుతోందని ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.కనిగిరి పట్టణంలోని కాశీనాయన గుడి సమీపంలో గల సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకుల కార్యాలయం అద్దె భవనంలో మూడు సంవత్సరాల నుంచి కొనసాగుతుంది. ఈ భవనానికి ఎటువంటి కార్యాలయ బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో ఇది కార్యాలయము లేక నివాసగృహమా అన్న తీరులో ఉంది. కందుకూరు రోడ్డులో ఆర్ అండ్ బి బంగ్లా సమీపంలోని నీటిపారుదల శాఖ కార్యాలయం పరిస్థితి కూడా ఇంతే. ఈ భవనానికి ఇది నీటిపారుదల శాఖ కార్యాలయం అనే బోర్డును ఏర్పాటు చేయలేదు. అదేవిధంగా గార్లపేట రోడ్డులోని పంచాయతీ రాజ్ కార్యాలయం కూడా బోర్డు లేకుండా నడుస్తోంది. ఈ కార్యాలయాలతో పాటు వారు కార్యాలయాలు ఆ కార్యాలయానికి సంబంధించిన సమాచారం ప్రజలు తెలుసుకునేలా పేర్లు తో కూడిన బోర్డులను ఏర్పాటు చేయలేదు. అధికారులు నిర్లక్ష్య పనితీరుకు నిదర్శనంగా ఈ కార్యాలయాలు దర్శనమిస్తున్నాయి. కార్యాలయాలకు బోర్డులను ఏర్పాటు చేయడానికి భయమా లేక నిర్లక్ష్యమా అన్న సందేహం ప్రజల నుంచి వ్యక్తం అవుతుంది. వివిధ పనుల మీద ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఈ భవనాలు ప్రభుత్వ కార్యాలయాల లేక నివాసగృహాల అన్న సందేహంతో కార్యాలయాన్ని కనుక్కునేందుకు వెతుకులాడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ కార్యాలయం ముందర ఇది ఫలానా కార్యాలయం అని బోర్డులు ఏర్పాటు చేయకపోవడం లో అంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. గుట్టుగా గుట్టు చప్పుడు కాకుండా ఉంటుందనా, విధులకు తాము, తమ సిబ్బంది సక్రమంగా రాకపోయినా ఎవరికీ తెలియకుండా ఉంటుందని అనుకుంటున్నారా అందుకే బోర్డులు ఏర్పాటు చేయలేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. బోర్డులు ఏర్పాటు చేయకుండా ఉండడం వెనుక అధికారుల్లో భయమా లేక రహస్యమా అనే విషయం ప్రజల్లో చర్చ జరుగుతోంది ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, పాలకులు చొరవ చూపి ప్రభుత్వ కార్యాలయాల వద్ద అది ఏ కార్యాలయమో తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆదివాసీపార్టీ ఆదివాసీల కోసమే పని చేస్తుంది



అల్లూరి సీతరామరాజు జిల్లా చింతపల్లి. అస్త్రం ప్రతినిధి – మొట్టడం రాజబాబు భారత్ ఆదివాసీపార్టీ ఆదివాసీల కోసమే పని చేస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు స్పష్టం చేసారు.భారత్ ఆదివాసీ పార్టీ ఆదివాసీల ఆత్మ గౌరవ పార్టీ.ఆదివాసుల హక్కులు, చట్టాలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సాంప్రదాయాలు ముఖ్యమని, నాపేరు,మా పార్టీ పేరు కూడా స్పష్టంగా పలకలేని కొందరు అమాయకుల చేత నా మీద చౌకబారు విమర్శలు చేయించిన కమ్యూనిస్టులారా,నేను మాట్లాడింది మీ కమ్యూనిస్టు పార్టీ విధానం,మీ పార్టీ 1964,67లలో ఆ తర్వాత ఇంకా ముక్కలు ముక్కలుగా విడిపోయిందా లేదా, విడిపోయినట్లు కూడా తెలియని కొందరితో నన్ను వ్యక్తిగతంగా విమర్శలు చేయించారు.నేను అవినీతికి పాల్పడినట్లు ఋజువు చేస్తే నా ముక్కుతో నేల దున్నించండి,ఋజువు చేయలేని పక్షంలో మీ ముక్కుతో నేల దున్నించుకొంటారా,వాస్తవాలు చెప్పాలంటే నేను ఒక ఇంజనీర్ ని,డబ్బుల కోసమే అంటే నేను రాజకీయాల్లోకి, అది ఉద్యమ రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం లేదు.నేను కమ్యూనిస్టు పార్టీలో 6 ఏళ్లు పని చేసి,పార్టీ విధానం మొత్తం తెలుసుకొన్నాను, విద్యావంతుడ్ని కాబట్టి ఆ విధానాలు నచ్చక బయటకు వచ్చాను,అంతే కానీ సస్పెండ్ చేసే స్థితిలో కమ్యూనిస్టు పార్టీ లేదు.నేను ఆదివాసీ జెఏసి లో ఉన్నానని,ఆదివాసీల పక్షాన మాట్లాడుతున్నానని కమ్యూనిస్టు పార్టీ నా మీద నిగ పెంచింది.కమ్యూనిస్ట్ పార్టీ చందాల రూపంలో ఎంత వసూలు చేస్తుందో పార్టీలో ఉన్న అమాయక ఆదివాసీలకు తెలియదు,ఆండోరియం పేరుతో నెలనెలకు వారిచ్చే జీతాలు తీసుకుంటున్నారా లేదా, గిరిజన సంఘానికి,సిపిఎం పార్టీకి సంబంధం లేదని ఎంత పెద్ద అబద్ధం ఆడుతున్నారు,గిరిజన సంఘం కాస్త ఆదివాసీ గిరిజన సంఘం ఎలా అయ్యిందో చెప్పలేకపోతున్నారు.నేను కమ్యూనిస్టు పార్టీల గురించి చెప్పిన ప్రతి విషయానికి కట్టుబడి ఉన్నాను,నా మీద కమ్యూనిస్టు పార్టీ నుండి చేసిన విమర్శలకు కట్టుబడి ఉంటే పాడేరు గిరిజన ఉద్యోగుల భవన్ కేంద్రంగా బహిరంగ చర్చకు సిద్ధమని ఆయన సవాల్ విసిరారు.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 11-3-2025

## గోవాడ షుగర్ రైతులు, కార్మికుల బకాయిలు

# తక్షణమే విడుదల చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సాయం క్రింద 35 కోట్లు, ఆధునీకరణకై 350 కోట్లు విడుదల విడుదల చేయాలి: సిపిఎం డిమాండ్**

**రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఫ్యాక్టరీ పరిశీలన**





**చోడవరం అస్త్రం ప్రతినిధి :** గోవాడ షుగర్ ప్యాక్టరి రైతు,కార్మికులకు తక్షణమే భకాయిలు చెల్లించాలని,ఆదుని కరణకు 350 కోట్లు తక్షణ సాయం 35 కోట్లు ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనువాసురావు డిమాండ్ చేసారు,సోమవారం గోవాడ షుగర్ ప్యాక్టరిని సందర్శించి చేరుకు రైతులతో మాట్లాడారు, రాష్ట్రంలోనే సహకారంగంలో నడుస్తున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ప్రభుత్వం ఆదు కోవడంలో తీవ్ర వైఫల్యం చెందిందని,తెలిపారు దీని పర్యవసానంగా రైతులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నారని అన్నారు రాష్ట్రంలో సహకార రంగంలో మిగిలిన ఏకైక గోవాడ సుగర్ ఫ్యాక్టరీని కాపాడక పోతే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ జపం చేస్తున్న చంద్రబాబు గోవాడ సుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరణ కు ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. ప్రభుత్వం తక్షణ సాయంగా 35 కోట్లు,ఆధునీకరణ కై 350 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ వద్ద ఎంతో పలుకుబడి ఉన్న వ్యక్తిగా చెప్పుకుంటున్న స్థానిక ఎంపీ సి ఎం రమేష్ ఫ్యాక్టరీ కోసం ఎందుకు మోడీని అడగట్లేదని అన్నారు. మిట్టల్ స్టీల్ ప్లాంట్ కోసం పదేపదే ఢిల్లీ చుట్టూ తిరుగుతున్న సిఎం రమేష్ షుగర్ ప్యాక్టరి లను ఆదుకుంటామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయలేదని అన్నారు రైతులు,కార్మికుల కష్టంతో నిర్మించబడి ఉన్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీ కోసం ఒక్కసారైనా ఎందుకు ఢిల్లీ వెళ్లలేదని అడిగారు. ఫ్యాక్టరీని మూసివేస్తే దీనికి ఎలా సొంతం చేసుకోవాలనే ఆలోచన ఇక్కడ ప్రజాప్రతి నిధులకు ఉన్నట్టు కనిపిస్తుందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే దీన్ని పూర్తి సామర్థ్యంతో నడుపుతానని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఫ్యాక్టరీ నేటి ఉన్న దుస్థితి నుంచి బయట పడేయటానికి అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా చర్చించి నిధులను ఎందుకు రావట్లేక పోతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు చొరవ తీసుకొని సహకార రంగంలో ఉండే ఏకైక ఫ్యాక్టరీని కాపాడడం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే ఫ్యాక్టరీ ఆధునీకరణ, రైతులు, కార్మికుల బకాయిల కోసం పెద్ద ఎత్తున పోరాదుతుందని హెచ్చరించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె. లోకనాథం మాట్లాడుతూ ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉందంటే దానికి కారణం, కన్నతల్లి లాంటి షుగర్ ఫ్యాక్టరీని నేడు మూసివేత దిశగా తీసుకొని వెళ్ళటం అన్యాయం అన్నారు. ఫ్యాక్టరీ ఆధునికరణ, నిధులు విడుదలకై ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు డి వెంకన్న, ఆర్ శంకర్రావు, జి రామ్, జిల్లా కమిటీ సభ్యులు వి.వి. శ్రీనివాసరావు, జి. వరలక్ష్మి, ఈ. నరసింహామూర్తి, దొర, దేముడు నాయుడు, గండి నాయనబాబు, కర్రి అప్పారావు, సాంబశివరావు, నాగిరెడ్డి సత్యనారాయణ,ఇర్లే నాయుడు వి సూర్య నారాయణ పాల్గొన్నారు.తో పాటు అదికసంఖ్యలో రైతులు కార్మికులు పాల్గోన్నారు



## నాగుల పల్లి గ్రోయిన్ తక్షణమే మరమ్మతులుచేయాలి: కోన లక్ష్మణ

**అనకాపల్లి అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో :** మండలం లోని మూలపేట గ్రామం వద్ద శారదానది అనుకోని ఉన్న అనకట్టు నాగుల పల్లి గ్రోయిన్ శిదిలావ్యవస్థ కు చేరి నదిలో ఉన్న నీరంతా వృధాగా సముద్రం పాలువుతుందని తక్షణమే మరమ్మత్తులు చేసి ప్రజలు కు త్రాగునిరు, రైతులకు సాగు నీరు అందించాలని గ్రామ అభివృద్ధి పోరాట కమిటి కన్వీనర్ కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. ఈమేరుకు ఆర్ డి వో కార్యాలయం లో స్పందన కార్యక్రమంలో ఏ వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రోయిన్ పై అనేక సార్లు పలు రూపంలో అధికారులు కు పిర్యాదు లు చేసిన పట్టించి కోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రోయి న్ పై అనకాపల్లి పట్టణం తో పాటు 10గ్రామాలు ప్రజలు, రైతులు ఆధారపడి ఉన్నారని రానున్న , ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఎమ్మెల్యే, కొణతాల రామకృష్ణ, సంబందించిన అధికారులు గ్రోయిన్ మరమ్మత్తులు చేయాలని, లేకుంటే గ్రామస్తులు, రైతులు, ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ఆందోళన లు చేస్తాం అని తెలిపారు. కార్యక్రమం లో వాయి బోయిన శేఖర్, చిన్ని సత్తిబాబు, మారేడి పూడి సత్యనారాయణ, వై సాయిబాబు పాల్గొన్నారు

## సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్ర



**రోలుగుంట అస్త్రం ప్రతినిధి:** ఎం కె పట్నం పంచాయతి శివారు పెదపేట %ఎ% పెదపేట గ్రామాల్లో సిపిఎం ప్రజా చైతన్య యాత్ర ప్రారంభించారు.రెండు గ్రామాల్లో ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిపిఎం మండల నాయకుడు ఈరెల్లి చిరంజీవి మాట్లాడుతూ పెదపేట గ్రామంలో వర్షాకాలం వస్తే డ్రైనేజ్ లేక ఎక్కడికక్కడే నీరు నిలిచిపోవడం జరుగుతుందని అన్నారు. దీనివలన టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ వ్యాధులు వస్తున్నాయని ఆవేదం వ్యక్తం చేశారు. తక్షణమే పెదపేట గ్రామానికి డ్రైనేజీ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.అలాగే %ఎ% పెదపేట సాగు రైతులు ఎన్నో ఏళ్లుగా జీడి మామిడి తోటలు వేసుకొని జీవనం సాగిస్తున్నారు. రైతులకు కనీసం గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు ప్రభుత్వమే స్వయంగా జీడిపప్పు కొనుగోలు చేయాలని కోరారు.ఈ ఈ సమస్య పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు

# బాలలను పనిలో పెట్టుకోరాదు






కే కోటపాడు మార్చి 10 : (అస్త్రంప్రతినిధి): 14 సంవత్సరముల లోపు బాలబాలికలను ఏ వృత్తిలోనూ నియమించుకో రాదని అలా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని చోడవరం సహాయ కార్మిక శాఖ అధికారి పి సూర్యనారాయణ తెలిపారు మండల కేంద్రం కే కోటపాడు లో సోమవారం ఐసిడిఎస్ సిడిపిఓ మంగతాయారుతో కలిసి పలు దుకాణాలను బేకరీలను షాపులను తనిఖీలు నిర్వహించారు. ప్రమాదకరమైన పనుల్లో 18 సంవత్సరములు లోపు వ్యక్తులను పనిలో పెట్టుకో రాదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సీడ్స్ సంస్థ తరపున చిన్నారావు లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో గిరిజన విద్య రంగ సమస్యలపైన ప్రస్థావించిన అంగనైని ఆనంద్







**అల్లూరి జిల్లా, పాడేరు మార్చి 09, అస్త్రం న్యూస్ :** ఈరోజు దేశ రాజధాని డిల్లీలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ట్రైబల్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో కేంద్ర గిరిజన సంక్షేమ సహాయ శాఖ మంత్రి దుర్గదాస్ ఉకే పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన యూత్ పార్లమెంట్ లో దేశంలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైన ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ యూత్ పార్లమెంట్లో మాట్లాడడం జరిగింది. ఈ సందర్బంగా అంగనైని ఆనంద్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నప్పటికి గిరిజన ప్రాంతంలో మాత్రం గిరిజనులు అక్షరాస్యత పరంగా మాత్రం ఆమడ దూరంలోనే ఉన్నారని, దీనికి ప్రధాన కారణం గిరిజన ప్రాంతాలలో సరైన పాఠశాలలు లేక, పాఠశాలలు ఉన్నపటికీ సరైన సదుపాయాలు లేక పాఠశాలలో పూర్తి స్థాయిలో బోధన సిబ్బంది లేకపోవడం వల్లనే అని, అలాగే గిరిజన ప్రాంతాలలో నాణ్యమైన విద్య అందడం లేదని,గిరిజన విద్యార్థులకు నాణ్యమైన అందినప్పుడే ఉన్నతమైన చదువు వైపు గిరిజన బాలలు ఆసక్తి చూగలరని,అలాగే అన్ని రంగాలలో రానించగలరని ట్రైబల్ యూత్ పార్లమెంట్ లో వారు అన్నారు. అనంతరం కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ సహాయ మంత్రి దుర్గదాస్ ఉకే గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పలు సమస్యలను అయన దృష్టికి తీసుకెల్లినట్టు దానికి మంత్రి గారు సానుకూలంగా స్పందించి తప్పకుండ ఆంధ్రప్రదేశ్ ఉన్న గిరిజన ప్రాంతాలలో పర్యటన చేస్తానని తెలిపారని అంగనైని ఆనంద్ తెలిపారు.

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 11-3-2025





## కలెక్టర్ ను కలిసిన కాకినాడ సీఈవో

పాడేరు, మార్చి 10,అస్త్రం న్యూస్ :: కాకినాడ జిల్లా... జిల్లా పరిషత్ సీఈవో వివివిఎస్ లక్ష్మణరావు సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ను కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రంపచోడవరం చింతూరు డివిజన్ల పరిధిలో గల మండలాల్లో కాకినాడ జిల్లా పరిషత్ తరపున చేపట్టిన వివిధ పథకాల అమలు, వాటి పురోగతిపై చర్చించారు.

## దేవరాపల్లిలో భారీ అన్న సమారాధన





దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండల కేంద్రమైన దేవరాపల్లిలోని శ్రీ ఉమా మహేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు ఆధ్వర్యంలో సోమవారం భారీ అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. ప్రతి ఏడాది ఉమా మహేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా ఈ అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతుందని అందులో భాగంగా ఈ అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది భాస్కరరావు అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు వెత్సా రమేష్, వెత్సా రాజేష్, పసుమర్తి విశ్వేశ్వరరావు, సత్య సాయి భక్తులు, గుండు రాంబాబు, అల్లు అబద్ధం, సబ్బవరపు మాలిబాబు, కిలపర్తి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణోత్సవం

దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : మండలంలోని తెనుగుపూడి శారద నది తీరాన వెలసియున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం కన్నుల పండుగ సాగింది. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఈ కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా మారింది. మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. ఆ గ్రామ విశ్వబ్రాహ్మణుల కుటుంబీకులంతా ఈ కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



# మహిళా ఆర్థిక స్వావలంభనే దిశగా చంద్రన్న అడుగులు..

### మహిళల చేత అరకు కాఫీ ఔట్లెట్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి

### జీసీసీ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్.



పాడేరు :అస్త్రం ప్రతినిధి: అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం లో కిడారి క్యాంపు కార్యాలయం లో విలేకర్ల సమావేశం లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలని ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు... వారి కాళ్లపై వారు నిలబడేలా డ్వాక్రా సంఘాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసి వారిలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించారు. మహిళలకు అత్యధిక గౌరవం ఇచ్చే పార్టీ తెలుగుదేశం అని... తొలి తెలుగు మహిళా స్పీకర్ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసిన ఘనత టిడిపికే దక్కింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం అనేక పథకాలను రూపొందించింది. మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని అనేక పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించింది.లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా సెర్ప్, మెప్మా, ఎంస్ఎంఈ రంగాలలో మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందుకు సంబంధించి ప్రకటనను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. మెప్మాలో 30 వేల మంది, ర్యాపిడ్ లో 10 వేల మంది మహిళలు, స్వయం ఉపాధి పథకాల్లో 4 వేలు, కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 4 వేలు, టూరిజం సంబంధిత రంగాల్లో 4 వేలు, తృప్తి హొటళ్లలో 4 వేలు, స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లలో 2 వేల మంది, టిడ్కో లైవ్లీహుడ్ సెంటర్‌లో మరో 2 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. వ్యవసాయ ఆధారిత, తయారీ యూనిట్లు, సేవా రంగం, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసింది. 2025-26 సంవత్సరానికి ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు కార్యాచరణను ప్రభుత్వం విడుదల చేసింది. లబ్దిదారులకు రూ.లక్ష మంజూరు కోసం చెక్కులు అందించారు. ఉత్పాదక రుణ పథకం కింద 1,826.43 కోట్లు, లక్షా 43 వేల మంది గ్రామీణ మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా స్త్రీ నిధి కింద 1,000 కోట్లు అందించారు.ర్యాపిడోతో ఒప్పందం 3 నెలల పాటు ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ ఛార్జీలను మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడోపై మహిళలు రూ. 30 వేలు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా మహిళా రైడర్లకు ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాలను అందించింది. ఇందులో 760 ఇ-బైక్, 240 ఇ-ఆటోలు ఉన్నాయి. ప్రకృతి అరకు కాఫీతో ఒప్పందం కుదిరింది. ప్రపంచ మార్కెట్‌లో అరకు కాఫీ ఉత్పత్తులను పెంచేందుకు, గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీని విస్తరించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తామన్నారు. తొలిదశలో 100 అరకు కాఫీ ఔట్‌లెట్లను ఏర్పాటు చేయనున్నారు. దీంతో మహిళలకు ఉపాధి లభిస్తుంది. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి తిరుపతిరావు హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాజీ సర్పంచులు రామలింగం వెంకటరావు మాజీ ఎంపీటీసీ నూకరాజు క్లస్టర్ ఇంచార్జ్ త్రినాథ్ పార్లమెంట్ మహిళా కార్యదర్శి సత్యవతి పెదబయలు మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి బీజేపీ నాయకులు గంగా రాజు టీడీపీ నాయకులు అచ్చి బాబు పండు తదితరులు ఉన్నారు.

## హైవే అధికారులు గిరిజన గ్రామాలకు డ్రైనేజీ సోలార్ లైట్స్ మరిచారు

**డిపిఆర్ మ్యాపింగ్ లో లేదని కహాని.**

**మైదాన ప్రాంతంలో అన్ని చోట్ల సోలార్ విద్యుత్.**

**మేము ఏమి పాపము చేశామన్నా గిరిజనం.**



అల్లూరి జిల్లా,డుంబ్రిగుడ :అస్త్రం ప్రతినిధి: గిరిజన ప్రాంతంలో మంజూరైన గ్రీన్ హైవే ఎన్ హెచ్ 516ఈ ను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా తీసుకుని నిర్మాణం చేయడం జరుగుతుంది.అయితే హైవే అంటే చాలా స్వభామానంగా ఉంటుంది.ఊర్లలో డ్రైనేజీ, ఫుట్ పార్క్,సోలార్ విద్యుత్, డివైడర్,స్కూల్ జోన్,రోడ్డు ఇ రువైపులా మొక్కలు వంటివి ఉంటాయి.కానీ గిరిజన ప్రాంతంలో ఈ హంగులు ఏమీ కనిపించటం లేదు.అరకు నుండి పాడేరు వరకు నిర్మాణ దశ పూర్తి చేసుకుంటున్న హైవే 516ఈ ని ఆనుకుని ఉన్న గ్రామాలకు కొన్ని చోట్ల తూ తూ మంత్రంగా డ్రైనేజీ వేసి సోలార్ లైట్స్ వెయ్యకుండా చేతులు దులుపుకున్నారు.పెద్ద గ రువు, కొట్నాపల్లి,వంటి గ్రామాలలో వ్యాపార సముదాయం లేనప్పటికీ ఆ గ్రామాలలో రోడ్డు ఇరువైపులా పొడవైన డ్రైనేజీ తో పాటు సోలార్ లైట్స్ వేయటం జరుగుతుంది.మిగతా గ్రామలైనా అరుకు, డుంబ్రిగుడ,కించమండ కించమండ సంతబైలు గ్రామాలకు సోలార్ లై ట్స్ వేయకపోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కించు మండ పంచాయతీ ప్రజాలు మేము ఏం పాపం చేశాము మా గ్రామాలకు డ్రైనేజీ సోలార్ లైట్స్ వేయటం లేదు అంటూ హైవే పి,డి కి మంజూరు కొరకు మెమోరాండం ఇచ్చినప్పుడు హైవే పి,డి మీకు డిపిఆర్ లో డ్రైనేజీ సోలార్ లైట్స్ గూర్చి మ్యాపింగ్ జరగలేదు అందుకే వేయడం లేదు అన్నారు. డిపిఆర్ తయారు చేసింది గిరిజనులు కాదు, హైవే లో ఏముంటాయి, ఏవి వెయ్యాలో మీకు తెలియదా ఈ రోజు అమాయక గిరిజనులకు కహానీలు చెబుతున్నారు.హైవేను ఆనుకుని ఉన్న గ్రామాలు అరుకు మార్కెట్ పాయింట్ అయినప్పటికీ డ్రైనేజీ వేసి సోలార్ లైట్స్ మరిచారు. డుంబ్రి గూడా మండల కేంద్రమైనప్పటికీ డ్రైనేజీ వేసి సోలార్ లైట్స్ మరిచారు. కించుమండ లో డ్రైనేజీ వేసి సోలలైట్ మరిచారు.కించమండ సంతబయల్లో మార్కెట్ పాయింట్ అయినప్పటికీ డ్రైనేజీ సోలార్ లైట్స్ రెండు మరిచారు. ఇదే హైవే విజయనగరం నుండి ప్రారంభమైన రోడ్డు పొడవునా సోలార్ లైట్స్ తో చూడటానికి చూడముచ్చటగాఎంతో అందంగా నిర్మాణం చేయడం జరిగింది.గిరిజన ప్రాంతంలో హైవేకు ఆనుకొన్న గ్రామాలకు సోలార్ లైట్స్ వేయకుండా గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నట్టు అనిపిస్తుంది.గిరిజన ప్రాంతంలో పనిచేసే జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు అందరూ గిరిజన ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లయితే హైవే వారితో మాట్లాడి డ్రైనేజీ తో పాటు సోలార్ లైట్ మంజూరు చేసి గిరిజన రహదారులన్నీ కాంతులతో విరజిం మేళ మైదానం హైవే మాదిరి మహిళ ప్రయాణికులకు సౌకర్యం గా ఉండేలా చేయాలని స్థానిక గిరిజనులు వాపోతున్నారు.

## సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే: దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

అల్లూరి జిల్లా,ముంచంగి పుట్టు, అస్త్రం ప్రతినిధి: పాడేరు కేంద్రం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో శ్రీమతి సావిత్రి బాయి పూలే 193వ వర్ధంతి సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన అనంతరం టీడీపీ డివిజన్ నాయకులు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూసమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రి బాయి పూలేనని భారతదేశం సామాజిక వ్యవస్థలో అణగారిన వర్గాలకు విద్య నిషేదించిన కాలంలో విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచి నిమ్న జాతుల విద్యార్థులకు చదువు నేర్పిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి కొనియాడారు,ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అడికటియ తిరుపతిరావు, మాజీ సర్పంచ్ పెల్లమల రామలింగం క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాథ్,గడుతుల మురళి అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ కర్జా అచ్చిబాబు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గంజాయి గంగరాజు,రవి తదితరులు పాల్గొన్నారు.

